క్లుప్తంగా

కంప్యూటర్ బహూకరణ



పెదకళ్లేపల్లి(మోపిదేవి): మండలంలోని పెదకళ్లేపల్లి జెడ్పీపాఠశాలకు 'ప్రేమతో పెదకళ్లేపల్లి స్వచ్ఛంద' సంస్థ ఆర్థిక సౌజన్యంతో రూ.40 వేల విలువగల కంప్యూటర్‌ను మంగళవారం అందజేశారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ద్వారా కంప్యూటర్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు గోళ్ల చలపతిరావు, అక్కాపంతుల రవిజేతలను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అభినందించారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్, ప్రేమతో పెదకళ్లేపల్లి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బండారు మధుబాబు, ఉపాధ్యాయులు కె.ఉమామహేశ్వరావు, ఎస్. వెంకటేశ్వరావు, విద్యాకమిటీ చైర్మన్ చూడే శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు అరజా ఆశాదేవి, బాదర్ల లోలాక్షుడు, అర్జా చలపతిరావు, కేతరాజు అమ్మరావు, మారుబోయిన రామాంజనేయులు పాల్గొన్నారు.

కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీలతకు సత్కారం



ఘంటసాల: కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీలత సేవలు అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా పని చేస్తున్న డాక్టర్ పి.శ్రీలత బదిలీపై గుంటూరు లాఫాంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కేవీకేలో రైతులు, శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో అభినందన సభ మంగళవారం నిర్వహించారు. రైతులు, శాస్త్రవేత్తలు దుశ్శాలువా, పూలమాలలతో శ్రీలతను సన్మానించారు. కేవీకే శాస్త్రవేత్తలు వి.మంజువాణి, ఎం.వెంకటలక్ష్మి, కృష్ణవేణి, యశ్వంత్, నవీన్, రైతులు పిచ్చేశ్వరరావు, ప్రేమానంద్ మోహన్, మధుబాబు, సురేష్, సీతారెడ్డి, కృష్ణారెడ్డి, సాయిరామ్ ప్రసాద్, ధనుంజయ, సీతారామరాజు, రైతులు, కేవీకే సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాపరికరాల అందజేత

మచిలీపట్నంటౌన్: ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఉమ్మడి కృష్ణాజిల్లా విద్యుత్‌శాఖ నోడల్ ఆఫీసర్ మన్నెం భాస్కరరావు తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుడేర రూ.60 వేల విలువైన వివిధ క్రీడాపరికరాలను అందజేశారు. కళాశాలకు అవసరమైన పరికరాలను అందించిన గుడేరతో కళాశాల ప్రిన్సిపాల్ సుందరాచారి చెస్ ఆడారు. నాలుగు క్యారమ్స్, నాలుగు చెస్ బోర్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి గుడేరను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత, విద్యుత్‌శాఖ జిల్లా నోడల్ ఆఫీసర్ మన్నెం భాస్కరరావు, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, పీఈటీ నాగరాజు, కళాశాల ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

మిశ్రమ ఎరువులతో నష్టపోతున్న రైతులు

- రైతులకు అంటగడుతున్న వ్యాపారులు
- అధిక ధరలకు విక్రయాలు
- పట్టించుకోని వ్యవసాయాధికారులు





నాగాయలంక షాపుల నుంచి రైతులు కొనుగోలు చేసిన మిశ్రమ ఎరువులు

నాగాయలంక: మిశ్రమ ఎరువులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ అనుమతులు లేని, వరి పొలాలకు ఏ మాత్రం ప్రయోజనకారి కాని మిశ్రమ ఎరువులను వ్యాపారులు అధికధరలకు విక్రయించడంతో మండలంలో రైతులు ఈ నష్టం చవి చూస్తున్నారు.

20కి పైగా ఎరువుల షాపులు..

మండలంలో మొత్తం 20కి పైగా ఎరువులు దుకాణాలు నడుస్తుండగా వాటిల్లో తొమ్మిది షాపులు నాగాయలంకలోనే ఉన్నాయి. కాగా ఇక్కడ ఉన్న నాలుగైదు ఎరువుల దుకాణాల్లో అనుమతి, అవసరం లేని మిశ్రమ ఎరువులు విక్రయిస్తున్నారు. మండలంలోని మిగతా అన్ని దుకాణాల్లో అనుమతులు లేని 17:17:17, 19:19:19, 10:26:26 లాంటి ఓ కంపెనీకి చెందిన మిశ్రమ ఎరువుల విక్రయం మండలంలో అధికంగా కొనసాగుతోంది.

వాస్తవ ధర కంటే ఎక్కువకు..

వీటి వాస్తవ విలువ కేవలం రూ.700 ఉంటే ఇక్కడకు తెచ్చి రైతులకు వెయ్యి నుంచి రూ.1400 వరకు విక్రయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. రైతులను మభ్యపెట్టి ఎరువులను విక్రయిస్తున్నారు. మరి కొందరు రైతులకు వ్యాపారులు పెట్టుబడులు పెట్టిన కారణంగా వ్యాపారులు ఎంత చెపితే అంతకు వాడకూడని మిశ్రమ ఎరువులు కొనుగోలు చేయక తప్పడం లేదు. వ్యాపారులకు భయపడి రైతులు నిజం చెప్పేందుకు ఇబ్బంది పడుతున్నారు.

చోద్యం చూస్తున్న అధికారులు..

అనుమతి లేని ఈ ఎరువులను భారీగా విక్రయిస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. రైతు, పూర్వ డీసీ చైర్మన్ బీసాబత్తుని ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో రైతులు నష్టపోయే రీతిలో మిశ్రమ ఎరువుల విక్రయం జోరుగా సాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారులు రైతాంగానికి అప్పులుగా పెట్టుపెడులు పెడుతున్న కారణంగానే ఇదంతా జరుగుతుందన్నారు. పొలాలకు ఏమాత్రం ఉపయోగం లేని ఎరువులను పైగా అధిక ధరలకు వ్యాపారులు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జాడ లేకపోవడమే ఇలాంటి అక్రమాలకు ఆలవాలమైందని విమర్శించారు. మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి టి.శుభహారిక మాట్లాడుతూ మిశ్రమ ఎరువుల విక్రయాలను గుర్తించామన్నారు. ఎలాంటి మిశ్రమ ఎరువులు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువుల డీలర్లను ఇప్పటికే హెచ్చరించామని ఆమె చెప్పారు. మిశ్రమ ఎరువుల విక్రయాలపై బుధవారం తనిఖీలు జరుపుతామని చెప్పారు.

వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

నాగాయలంక: మండలంలో వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ ఎం.హరనాథ్ కోరారు. మండలంలో 16 మంది వీఆర్వోలు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారని ఆయన మంగళవారం చెప్పారు. నాగాయలంక-1 సచివాలయ వీఆర్వోగా బీవీ లింగేశ్వరరావు, నాగాయలంక-2కు పి.కనకదుర్గను నియమించారు. సొర్లగొంది, గణపేశ్వరం వీఆర్వోగా బందెల శ్రీనివాసరావు, గుల్లలమోద, కమ్మనమోలుకు కె.శ్రీనివాసరావు ఇన్‌చార్జి వీఆర్వోలుగా నియమితులయ్యారు. సంగమేశ్వరం సచివాలయానికి అవనిగడ్డ నాగేశ్వరరావు, ఈలచెట్లదిబ్బ, ఎదురుమొండి ఇన్‌చార్జి వీఆర్వోగా పి.గోవిందరాజులు, ఏటిమొగకు జి.కృష్ణబాబు, ఎం.అజయ్‌బాబు మర్రిపాలెం రెగ్యులర్ కాగా తలగడదీవి, చోడవరం ఇన్‌చార్జి వీఆర్వోగా ఉంటారు. భావదేవరపల్లి, నంగేగడ్డ ఇన్‌చార్జి వీఆర్వోగా బీవీ మల్లిక్, టి.కొత్తపాలెం, పర్రచివర ఇన్‌చార్జిగా టీజీఎస్ సాయిబాబు పని చేయనున్నారు. ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని తహసీల్దార్ సూచించారు.

స్టాంపుల సేకరణపై అవగాహన

మచిలీపట్నంటౌన్: తపాలా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక హెడ్ పోస్టాఫీస్‌లో ఖాతాదారులకు, విద్యార్థులకు స్టాంపుల సేకరణపై పోస్టల్ అధికారులు అవగాహన కల్పించారు. పోస్టల్‌శాఖ ఏర్పాటై 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఫిలటెలీ డిపాజిట్ ఖాతాలను ఈ సందర్భంగా తెరిపించారు. ఈ కార్యక్రమాన్ని పోస్టల్ మచిలీపట్నం డివిజన్ సూపరింటెండెంట్ కె.ఆదినారాయణ తదితరులు పర్యవేక్షించారు.

నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు

కలెక్టర్ డీకే బాలాజీ



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ డీకే బాలాజీ, ఇతర అధికారులు

చిలకలపూడి(మచిలీపట్నం): సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాగునీటి సంఘాల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇరిగేషన్ సాగుకు సంబంధించిన ఎస్‌ఈ పోస్టు ఖాళీగా ఉందని భర్తీ చేయాలని కలెక్టర్ మంత్రిని కోరగా త్వరలో అధికారిని నియమిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఆయకట్టు, డిస్ట్రిబ్యూటరీలు, ప్రాజెక్టుల పరిధిలో కొత్తగా వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఇరిగేషన్ ఈఈ లు పీవీ కృష్ణారావు, కొడాలి బాబు, ఆర్డీవోలు కె.స్వాతి, జి.బాలసుబ్రహ్మణ్యం, బీఎస్ హేళాషారోన్ పాల్గొన్నారు.

200 మందికి కంటి వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న ఆసుపత్రి సిబ్బంది, పక్కన ఫౌండేషన్ సభ్యులు

పెడన: సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి సౌజన్యంతో పెడన షాదీఖానలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 200 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగా 25 మందికి ఆపరేషన్‌లు అవసరమయ్యాయని, 60 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించినట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉస్మాన్‌బాషా తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని పేర్కొన్నారు. దసరా పండగ తర్వాత ఆశ్రమం ఆసుపత్రి వాహనంలో ఆపరేషన్ అవసరం ఉన్నవారిని వారే తీసుకెళ్లి, ఆపరేషన్ల అనంతరం తీసుకొస్తారని తెలిపారు. షాదీఖాన కమిటీ అధ్యక్షుడు పాషీ, బాషా, సహాయ మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ, తాతా సాయిరాం, కుర్షీద్ బేగం, బడుగు ఉమ, అంకాల రామకృష్ణ, సుధాబత్తుల లక్ష్మి, నూకల సత్యనారాయణ, రవీంద్ర, ఆశ్రమం ఆసుపత్రి ఐ క్యాంపు కో ఆర్డినేటర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

పెడన: 2021 నాటికి డిగ్రీ పూర్తిచేసిన ప్రతి ఒక్కరూ కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గ స్థాయిలో విస్తృత సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేంద్రప్రసాద్ ఓటరు నమోదుపై పలు విషయాలను వెల్లడించారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, బీజేపీ జిల్లా నాయకుడు పుప్పాల రాము, జనసేన పెడన నియోజవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలన మందు పంపిణీ



ఎలుకల నిర్మూలన మందు పంపిణీ చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు



ఎలుకల మందు మిశ్రమం తయారీ విధానం రైతులకు వివరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

మోపిదేవి: ఎలుకలను సమర్థవంతంగా నిర్మూలించేందుకు రైతులంతా సామూహికంగా మందు ఉపయోగించాలని ఎంఏవో హెప్సిబారాణి తెలిపారు. మండలంలోని మోపిదేవి, కొక్కిలిగడ్డ, కె. కొత్తపాలెం, బొబ్బర్లంక గ్రామాల్లో మంగళవారం ఎలుకల నిర్మూలనకు మందు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం 10 గ్రాముల మందును ఒక్కొక్కరైతుకు ఉచితంగా అందజేశారు. ఆయా గ్రామ సర్పంచ్‌లు నందిగం మేరీ రాణి, దిడ్ల జానకీ రాంబాబు, కొక్కిలిగడ్డ మాధవి, దొప్పలపూడి గంగాభవానీ, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, ఆయా గ్రామ వీఏఏలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

గూడూరు: రైతులంతా సామూహికంగా ఎలుకల నిర్మూలనకు సిద్ధం కావాలని మండల వ్యవసాయశాఖ అధికారి జి.వి.శివప్రసాద్ అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం బ్రోమోడయోలిన్ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మందు కలిపిన ఎరను బొరియల దగ్గర ఉంచడం ద్వారా ఎలుకలు వాటిని తిని రక్తపు విరేచనాలతో చనిపోతాయన్నారు. అలా చనిపోయిన ఎలుకలను వదిలివేయకుండా తగులబెట్టాలని సూచించారు. లేదంటే వాటిని తిన్న పక్షులు, కోళ్లు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు వేమూరి శైలజ, బేతాళ కృష్ణారావు, జడా రామారావు, ఉంగరాల పీర్లస్వామి, వీఏఏలు ప్రభాకర్, ఈశ్వర్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈవోపీఆర్డీ చొరవతో నడిచిన గ్రామ సభ

గ్రామ కార్యదర్శిపై పాలకవర్గం ఆగ్రహం



నాగాయితిప్ప గ్రామసభలో కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న గ్రామస్తులు

నాగాయితిప్ప(మోపిదేవి): గ్రామ కార్యదర్శి సహకరించడం లేదని పంచాయతీ పాలకవర్గ సభ్యులు నిలదీశారు. పాలకవర్గానికి సహకరించని గ్రామ కార్యదర్శిని మార్చాలని సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా మార్పు రాకపోవడం శోచనీయమని పాలక వర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. నాగాయితిప్ప పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన గ్రామ సభ మంగళవారం జరిగింది. ఈనెల 3వ తేదీ జరిగిన గ్రామ సభ పాలకవర్గ సభ్యులకు, గ్రామస్తులకు తెలియకుండా కనీసం టాంటాం లేకుండా పెట్టారని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తంచేసి సభను బాయ్‌కాట్ చేశారు. ఎంపీడీవోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. 7న టాంటాం వేస్తూ 8వ తేదీ గ్రామసభ జరుగుతుందని ప్రకటించి సర్పంచ్‌కు గ్రామసభ గురించి చెప్పలేదు. ఇటీవల నూతనంగా ఈవోపీఆర్డీగా బాధ్యతలు స్వీకరించిన కమ్మిలి త్రిపుర సుందరి సభకు హాజరయ్యారు. ముందస్తుగా సర్పంచ్‌కు, పాలకవర్గానికి చెప్పకపోవడంతో సభకు సర్పంచ్, పాలకవర్గ సభ్యులు హాజరుకాలేదు. దీంతో ఈవోపీఆర్డీ సర్పంచ్‌కు ఫోన్‌చేసి గ్రామసభ మీ అధ్యక్షతన జరిపించాలని, మరోసారి పొరపాట్లు జరగకుండా చూస్తామన్నారు. దీంతో పాలక వర్గ సభ్యులతో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. సభలో పాలక వర్గ సభ్యులు,గ్రామస్తులు కార్యదర్శిని నిలదీశారు. అనంతరం సర్పంచ్, పాలకవర్గ సభ్యులలు వెళ్లిపోయారు. కార్యదర్శి నాగ వెంకట రమణ, పాలకేంద్రం అధ్యక్షుడు పుప్పాల సతీష్‌బాబు, లింగం జగదీష్‌కుమార్, పీఏసీఎస్ మాజీ చైర్ పర్సన్ గరికిపాటి గోవిందరాజులు, గరికిపాటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా సాగుతున్న తాళం భజన పోటీలు

చిట్టూర్పు(ఘంటసాల): దసరా నవరాత్రుల సందర్భంగా మండలంలోని చిట్టూర్పు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల స్థాయి తాళం భజన, మురళీ కోలాటం పోటీలు ఆరవ రోజు మంగళవారం ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన సుమారు 10 భజన సమాజాలు పోటీల్లో పాల్గొని పోటా పోటీగా భక్తి గీతాలు ఆలపించగా పోటీలు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. న్యాయ నిర్ణేతలుగా పడుగు ప్రభాకర్, ఏసుపాదం వ్యవహరించగా పాల్గొన్న భజన బృందాలకు ప్రశంసా పత్రం, మెమెంటో కమిటీ సభ్యులు అందించారు. మల్లంపల్లి ఎంపీటీసీ కొలుసు ఝాన్సీలక్ష్మి, ఉప సర్పంచ్ గుత్తికొండ రాజ్యలక్ష్మి, కమిటీ సభ్యులు గుత్తికొండ వర ప్రసాద్, దాసరి సురేష్, వేములపల్లి వెంకట్రావు (సుధీర్), దాసరి సతీష్, మల్లుపెద్ది ప్రవీణ్, యలవర్తి వంశీ పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు ముగిసిన శిక్షణ

నాగాయలంక: పంచాయతీల ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు చేపట్టిన రెండు రోజుల శిక్షణ మంగళవారం ముగిసింది. తొలుత ఈవోపీఆర్డీ కలపటపు అప్పల నరసమ్మ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీలు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, కేంద్ర, రాష్ట్రాల సంక్షేమ పథకాలు, పంచాయతీల ఆస్తులు, పరిరక్షణ, సొంత ఆదాయ వనరులు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీఓ టీవీఎన్ ముత్యాలు, మండలంలోని ఒక్కో పంచాయతీ నుంచి ఉప సర్పంచ్, ఇద్దరేసి వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బంటుమిల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న ఉపసర్పంచులు, వార్డు సభ్యుల శిక్షణ తరగతులు మంగళవారంతో మొక్కుబడిగా ముగిశాయి. ప్రతి పంచాయతీ నుంచి ఉప సర్పంచ్‌తో సహా ముగ్గురు వార్డు సభ్యులకు విధులు, నిధుల గురించి అవగాహన కలిగించేందుకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. మొదటి రోజు మధ్యాహ్నం భోజనం తర్వాత వార్డు సభ్యులు ఇళ్లకు వెళితే, రెండో రోజు జిల్లా అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఈఓపిఆర్‌డీని మచిలీపట్నంలో సమావేశానికి రమ్మనమని పేర్కొనడంతో అందరు అక్కడికి వెళ్లారు.

ఇసుకు స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన ఆర్డీవో

శ్రీకాకుళం(ఘంటసాల): మండలంలోని శ్రీకాకుళంలోని కృష్ణానది వద్ద ఇసుక స్టాక్ పాయింట్, క్వారీని మచిలీపట్నం ఆర్డీఓ కె.స్వాతి మంగళవారం పరిశీలించారు. ఇసుక క్వారీలో నీరు ఉండగా, స్టాక్ పాయింట్‌ను తనఖీ చేసి తహసీల్దార్ బి.విజయ ప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాపవినాశనంలో ఈ క్రాప్‌ను పరిశీలించారు. వీఏఏలు నమోదు చేసిన వివరాలను క్షుణ్ణంగా తనఖీ చేశారు. మండలంలో 18,980 ఎకరాలు ఈ క్రాప్ చేసినట్లు ఎంఏవో కె.మురళీకృష్ణ ఆర్డీవోకు వివరించారు. రీసర్వే డీటీ పి.శ్రీనివాసరావు, వీఆర్వోలు దగాని గోపి, శివప్రసాద్, వీఏఏలు లావణ్య, డయానా పాల్గొన్నారు.

వరద సహాయంలో సేవలు అభినందనీయం

అవనిగడ్డ: వరద బాధితులకు సహాయం అందించడంలో విద్యా కుటుంబం సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఎంఈవోలు, యూనియన్ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో రూ.29.78 లక్షలు విరాళాలు సేకరించడం అభినందనీయమన్నారు. వీటితో 2,600 మందికి వంట పాత్రలు, కుక్కర్లు అందించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఎంఈవోలు రాందాస్, జీఎన్‌బీ గోపాల్, వి. శ్రీనివాసరావు, అన్నపరెడ్డి పిచ్చయ్య, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కనకారావు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సాంబశివరావు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారవివర్మ, డీపీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి బచ్చు రాఘవ శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నేతలు సీహెచ్ నాగప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవార్లు



పెడనలో రూ.25 లక్షలతో శ్రీమహాలక్ష్మీదేవి అలంకరణ



కోడూరులో మహాలక్ష్మీగా కనకదుర్గమ్మ



అద్దపర్ర ఆలయంలో శ్రీ మహాలక్ష్మీ దేవిగా..





నాగాయలంకలో రూ.3.5 లక్షలతో పార్వతీదేవి, రూ.3 లక్షల కరెన్సీ నోట్లతో కనకదుర్గమ్మ



పెదకళ్లేపల్లిలో శ్రీమహాలక్ష్మీదేవిగా..

దేవీశరన్నవరాత్రుల మహోత్సవాలు మంగళవారంతో ఆరో రోజుకు చేరాయి. మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల్లోని దేవాలయాలు, ప్రత్యేక మండపాల్లో అమ్మవార్ల విగ్రహాలకు భక్తులు పూజలు చేశారు. వివిధ రూపాల్లో దర్శన మిచ్చిన అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల అమ్మవారి విగ్రహాలను కరెన్సీ నోట్లతో అలంకరించారు.


–మచిలీపట్నం/పెడన/అవనిగడ్డ/కోడూరు/నాగాయలంక/ఘంటసాల/గూడూరు/కృత్తివెన్ను/బంటుమిల్లి



జానకీరామపురం సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో..



మచిలీపట్నం గీతామందిరంలో ఆదిలక్ష్మీదేవిగా..



అవనిగడ్డ అమ్మవారికి రూ.6 లక్షలతో అలంకారం



తరకటూరులో అమ్మవారు



లక్ష్మీపురం వద్ద హంసవాహనంపై అమ్మవారు



జోడుగూడెంలో మహాలక్ష్మీగా అమ్మవారు

ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాల సంఖ్య పెంచాలి

అవనిగడ్డ: స్థానిక ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు, ఓపీ సంఖ్యను పెంచేలా పనిచేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ వైద్యులకు సూచించారు. మంగళవారం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రోగులకు మరిన్ని మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం చల్లపల్లి ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. డీసీహెచ్‌ఎస్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఏపీఎంఐడీసీ ఈఈ కె.నాగార్జునరావు, అవనిగడ్డ, చల్లపల్లి వైద్యశాల సూపరింటెండెంట్స్ చల్లపల్లి డాక్టర్ జయకుమార్, డాక్టర్ ఎస్ఎస్ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు మరియా కుమారి, డాక్టర్ అనగాని వెంకట రమణ, ఈవోలు అనిత, మాధవేంద్రరావు, తుంగల వెంకట గిరి, బచ్చు కృష్ణకుమారి, వరదా హరగోపాల్, తోట కనకదుర్గ, సొంతల కృష్ణవేణి, రాహుల్‌రాజేష్ పాల్గొన్నారు.

వైన్ షాపును ఊరు చివరకు తరలించాలి

ఘంటసాల: నివాస గృహాల మధ్య ఉన్న మల్లంపల్లి రోడ్డులోని వైన్ షాపును ఊరి చివరికి తరలించాలని ఘంటసాల గ్రామస్తులు అధికారులకు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రావులపల్లి దేవి, లక్ష్మీ, రావులపల్లి సతీష్, జగ్గారపు నాగేశ్వరరావు, నందం వెంకట నరసింహం, సుజాత, అక్బర్ బాషాలు మాట్లాడుతూ సత్రవు సెంటర్ మల్లంపల్లి రోడ్డులో వైన్ షాపు ఉండటంతో మందు బాబులు పాఠశాలకు వెళ్లే పిల్లలకు, తల్లిదండ్రులకు దారి ఇవ్వకపోవడమే కాక మహిళలను కామెంట్లు చేయడంతో పాటు వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తున్నారన్నారు. కొత్త వైన్ షాపులను మంజూరు చేసినా ఊరు చివర ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పంచాయతీ వారిని కోరగా తీర్మానం చేసి వారి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.